


మచ్చుకి ఒక చిన్న ప్రశ్న అడుగుతాను, చెప్పండి. ఒక చీర ఒక గంటలో ఆరుతుంది. పది చీరలూ ఎన్ని గంటల్లో ఆరుతాయి? చాలామంది 'పదిగంటలు' అని వెంటనే జవాబు చెప్పేస్తారు. లెక్కకయితే జవాబు చెప్పేరుగాని దాని వెనక ఉన్న ప్రాథమిక ప్రకృతి సూత్రాన్ని మరచిపోయారు. పది చీరలూ ఒక గంటలోనే ఆరుతాయి.

మరో లెక్క యిస్తాను, గబుక్కుని చెప్పాలి మరి.

నా వయస్సూ మా అన్నయ్య వయస్సూ కలిపి ప్రస్తుతం 50 ఏళ్లు. 10 ఏళ్ళక్రితం మా యిద్దరి వయస్సుల మొత్తమెంత?

40 ఏళ్ళు అంటారు మీరు. కాని అదీ తప్పే. 10 ఏళ్ళక్రితం మా యిద్దరి వయస్సూ నాది పదీ మా అన్నయ్యది పదీ 20 ఏళ్ళు తగ్గుతాయి. అంటే జవాబు 30 ఏళ్ళు. మరో సమస్య యిస్తాను చూద్దాం ఎంతవరకు చెప్పగలరో!

చలపతి అనే కుర్రాడికి సిగరెట్లంటే చెప్పలేనంత ప్రేమ. ఇంట్లో డబ్బు లియ్యరూ, ఎలా మరి? బాగా ఆలోచించాడు. సిగరెట్టు పీకలు ఏరడంలో వాడికేం నామోషీ కనిపించలేదు. పది సిగరెట్టు పీకలు ఏరి, ఒక మామూలు సిగరెట్టు చేసేవాడు. అలా ఒకసారి బోలెడన్ని సిగరెట్టు పీకలు ఏరి ఏరి పది సిగరెట్లు చేసుకున్నాడు.

కష్టపడి చేసుకున్నాడా మరి, ఒక్కొక్క సిగరెట్టు గంటసేపు కాలుస్తాడు.

అవసరాల
రామకృష్ణరావు

అయితే ఆ పదిసిగరెట్లూ ఎన్ని గంటల్లో కాలుస్తాడూ?

ఇలా ఒకసారి అడుగుతే అందరూ పదిగంటలని జవాబు చెప్పేరుట.

పది సిగరెట్లలోనూ పదిముక్కలు మిగలవా, ఆ పదీ కలిపి ఒక సిగరెట్టవదా, అదీ గంటసేపు కాల్చడా, అలా అయితే పదకొండు గంటలు కావా అని అడిగేడుట ఓ బుద్ధిమంతుడు.

అందులో మాత్రం ముక్క మిగలదా, అది మాత్రం కాల్చడా అన్నాట్ట మరో మహామహుడు. పీకలు కాల్చడుగా? అని దానికి జవాబు చెప్పేరుట.

కాబట్టి ఆన్సరెంతా? పదకొండు గంటలు.

ఏమిటీ సమస్యలు? ఎందుకివి??

ఏదయినా విషయం సమస్యగా మారిపోయినప్పుడే దానిమీద మన మనస్సుకి బలమైన ఆకర్షణ కలుగుతుంది. గుప్పిట మూసి 'ఇందులో ఏముందో చెప్పుకోండి' అన్నప్పుడే పిల్లలూ, పెద్దలూ తహతహ లాడుతారు. నిత్యం జరిగే సంఘటనలయినా అక్కడక్కడ తెరమరుగు చేసి చమత్కారంగా చెప్పగలుగుతేనే రచయితకు పది కాలాలపాటు పదిమందిలో కీర్తి.


వాల్మీకి వెర్రివాడై సీతమ్మవారిని అల్లంతదూరంలో లంకలో పెట్టేడా? సీతను తిరిగి తెచ్చే సమస్య రాముడి దొక్కడిదేనా? చదివే ప్రతి పాఠకుడిదీను.

సమస్యల్ని సాధించడమే రహస్యాల్ని ఛేదించడమే-లలితకళలూ, శాస్త్రాలూ అభివృద్ధిలోకి రావడానికి కారణం కాదా?

పక్క పేజీలో ఒక సమస్య ఉన్నది. దాన్ని పరిష్కరించండి చూద్దాం.

# రాజు, రాణి, యువరాజు మేడమీంచి దిగడం ఎలాగ?

అనగనగ ఓ రాజు ఉన్నాడు. రాజంటూ ఉన్నాక రాణి తప్పదుగదా! వీళ్ళిద్దరూ ఉన్నాక ఒక యువరాజు ఉండడం సాధారణంగా సహజం. సరే రాజుకు శత్రురాజులు ఎలాగూ ఉంటారు. అలాంటి ఒక దుర్మార్గుడైన శత్రురాజు రాజునీ, రాణినీ, యువరాజునీ మాయోపాయంచేత బంధించి ఒక మేడమీద ఖైదుచేసి ఉంచాడు. వీళ్ళని బంధించిఉన్న గదినుండి దిగి పారిపోవాలంటే ఒకే ఒక మార్గం. ఒకవైపు తెరచిఉన్న పెద్ద కిటికీ. కాని ఏం లాభం? ఆ కిటికీ ఎత్తు 100 అడుగులు !



వీళ్ళని రేపు ఉరితీస్తారనగా రాజమంత్రి ఎవరూ లేని నిర్జన ప్రదేశంలో ఉన్న మేడమీదకి సరిగ్గా కిటికీ దగ్గరగా ఒక కప్పీ దానికి నూరు అడుగుల తాడూ, రెండు ప్రక్కలా కూర్చుని దిగడానికి రెండు బుట్టలూ ఎలాగో కష్టపడి అమర్చేడు. అంటే ఒక బుట్ట సరిగ్గా కిటికీ దగ్గిరకి వస్తే రెండవది నేల మీద ఉంటుందన్నమాట.

అవాళ సాయంకాలం రాజూ, రాణీ యువరాజూ తమ కష్టాలు తలుచుకుని విచారిస్తూండగా కిటికీలోనికి రివ్వున ఒక బాణం, దానికొక చీటీవచ్చి పడ్డాయి. రాజు ఆత్రుతతో ఆచీటీ తీసిచూస్తే అందులో ఇలా ఉంది: "ప్రభూ, జరిగినదానికి విచారించకండి. మీరు దిగి పారిపోడానికి నేనో మార్గం సూచిస్తున్నాను. జాగ్రత్తగా గమనించండి. కిటికీకి ఎదురుగా ఒక కప్పీగుండా తాడు తీసి రెండుబుట్టలు అమ

## ★ సమస్యల తోరణం ★

ర్చాను. తమరు, రాణీసాహెబా వారూ, చిరంజీవి యువరాజా వారూ, ఆ బుట్టలు ఎక్కి జాగ్రత్తగా దిగిరావాలి. ఒక్కొక్కరు ఒక్కొక్క బుట్టమాత్రమే ఎక్కాలి. అంతేకాదు. పైనున్నది కప్పీ అన్న సంగతి మరిచిపోకూడదు. ఈ బుట్టకీ ఆబుట్టకీ బరువులో 15 పౌన్ల కన్న ఎక్కువ తేడా ఉండకూడదు. ఉంటే ఏమౌతుంది ? బరువైన బుట్ట 'ధభీ' మనిఒక్కసారి అంత ఎత్తునుంచీ నేలని పడిపోతుంది. 'మరి మా బరువులు మాకు తెలీదే?' అని వెనుదీయకండి. ఆభారం నాకు వదిలిపెట్టండి. ఈ మధ్య ఆరోగ్య శాఖా మంత్రి గుర్తించిన మీబరువులు నాకుగుర్తే. ఏలినవారి బరువు 195 పౌన్లు. అమ్మాజీ సర్కారు బరువు 105 పౌన్లు, రాజా యువరాజా కుమారరాజా వారు 90 పౌన్లు. అంతేకాదు మీ మేడమీద ఖైదీల వీపుకి కట్టే ఇనపరాయి ఒకటిఉండాలిచూడండి. దాని బరువు, (వెనక అలాంటి రాళ్లు ఈరాజ్యం పాలించే మీ తాతగారు చేయించారు, నాకు జ్ఞాపకమే) 75 పౌన్లు. జాగ్రత్తగా ఆలోచించి మీరు ముగ్గురూ దిగిరావాలి.'—త్వరలో మీ దర్శనం కోరే సేవకుడు—చమత్కారిగ్రావాలు.

ప్రాణదానం కన్న పెద్ద ఉపకారం ఏముందీ? రాజకుటుంబం మంత్రి చమత్కారికి మనసులోనే కృతజ్ఞత తెలిపారు.

సరిగ్గా జ్ఞాపక ముంచుకోండి.

| | |
|---|---|
| రాజు బరువు | 195 పౌన్లు |
| రాణి | 105 పౌన్లు |
| యువరాజు | 90 పౌన్లు |
| రాయి | 75 పౌన్లు |

వీరు ముగ్గురూ సురక్షితంగా క్రిందకి దిగగలరా ? రెండు బుట్టలకీ తేడా 15 పౌన్లు విధిగా ఉండాలని మరిచిపోకూడదు. ఒకడు దిగిన వెంటనే ఆ బుట్టలోంచి లేచి పైకిపోతే రెండో బుట్ట ధమ్మని క్రిందపడి ఆ మనిషి ప్రాణం పైకి లేచి పోతుందని మరచిపోకూడదు. ఎవరో యిద్దరు దిగి పారిపోతే లాభం లేదు. బరువైన రాజు కోపంతో ఆ రాయి ఎవరిమీదేనా ఎత్తేయ్యవచ్చునని కూడా మరచిపోకూడదు.

తెల్లారితే ఉరితీసేస్తారుట !

మీ రెవరేనా వారిని దింపగలరా?

(జవాబు వచ్చేసంచికలో చూడండి.)

---

జబ్బులు నయంచేసే ఈ డాక్టర్లందరికీ ఒక పెద్ద జబ్బుందని ఒగడు తన మిత్రుడితో అన్నాడు.

"ఏమిటది?" అన్నాడు రెండోవాడు. మొదటివాడు: "డాక్టర్లు రాసిచ్చే ప్రిస్క్రిప్షన్ చీటీలుంటాయి చూడు. ఆ దస్తూరీ మనకి చస్తే బోధపడదు, మందులషాపువాళ్లకి తప్ప. ఇతర్ల ఆరోగ్యం బాగుచేసే ముందు డాక్టర్లు తమ దస్తూరీ బాగుచేసుకోకూడదు !'

రెండోవాడు: "అనవసరం. వాళ్ల దస్తూరీ అలా ఉండడమే మంచిది. ఏడాదికిందట నాకు ఒక డాక్టరు మందు చీటీ ఇచ్చాడు. మందు తెచ్చుకున్న తరవాత ఆ చీటీని కాంప్లిమెంటరీ టికెట్ అని బుకాయించి ఇప్పటికి పడేనిమిది సార్లయినా సినిమాలకి వెళ్లాను.

* * *

సినిమా హాల్లో నౌకరీకోసం దరఖాస్తుపెట్టిన వృద్ధుణ్ణి మేనేజరు చాలా ప్రశ్నలు వేసి చివరికి అడిగాడు: "హఠాత్తుగా ఎక్కడనా నిప్పంటుకుని ప్రమాదం సంభవిస్తుందనుకో. ఏం చేస్తావు??

"ఆమాత్రం తెలియదా బాబూ ఎంత ముసలాణ్ణయినా, నిప్పంటుకుందంటే పారిపోకుండా కూకుంటానాండి."

---


# పంచతంత్రం
## బొమ్మల కథల పుస్తకం
మొదటి భాగం
(మిత్రభేదం, మిత్రలాభం)
కర్త: కీ॥ శే॥
విశ్వాత్ముల నరసింహమూర్తి
వెల: రూ. 1-8 0
ఆంధ్రగ్రంథమాల మద్రాసు.

## మకరధ్వజం మాత్రలు
సేవించినచో మంచిబలం పుష్టి కలుగును. 1 సీసా రూ 10/-లు వి. పి రూ. 1-4-0. అడ్వాంసు పంపవలెను.
డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్
మలకపేట బిల్డింగ్స్ - హైద్రాబాద్ 2